# ముందుమాట

భారత రాజ్యాంగంలోని 151 వ అధికరణాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించే నిమిత్తం ఈ నివేదికను రూపొందించడమైంది.

2013 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పద్దులను (ఫైనాన్స్ అకౌంట్స్), వినిమయ పద్దులను (అప్రోప్రియేషన్ అకౌంట్స్) ఆడిట్‌లో పరిశీలించగా వెల్లడైన విషయాలు ఈ నివేదికలోని 1, 2 అధ్యాయాలలో ఉన్నాయి. అవసరమైన సమాచారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి తీసుకోవడం జరిగింది.

వివిధ ఆర్థిక నియమాలను, పద్ధతులను, నిర్దేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించిన వైనంపై స్థూల పరిశీలన అధ్యాయం 3 - 'ఆర్థిక అంశాల నివేదన' లో ఉన్నాయి.

వివిధ శాఖలకు సంబంధించిన పనితీరు, లావాదేవీల తనిఖీల్లో వెల్లడైన అంశాలు, చట్టబద్ధమైన సంస్థలు (స్టాట్యూటరీ కార్పొరేషన్లు), బోర్డులు, ప్రభుత్వ కంపెనీల తనిఖీల్లోని పరిశీలనలు రెవెన్యూ వసూళ్ల మీద పరిశీలనలు గల నివేదికలను విడిగా సమర్పించడం జరుగుతుంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.